https://vijayamdaily.com
# విజయం
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
శనివారం / మార్చి 04 / 2023
https://vijayamdaily.com

## నడిరోడ్డుపై వంటోండిన
# మంత్రి పువ్వాడ

### గ్యాస్ ధరల పెంపుతో ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

### ముఖ్యఅతిథిగా హాజరై వంటావార్పులో పాల్గొన్న మంత్రి పువ్వాడ

### ప్రధానిపై మండిపడిన మంత్రి పువ్వాడ

### అసలేం జరిగిందంటే..?



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నడిరోడ్డుపై వంటోండారు.. ఇదేంది, ఆయన మంత్రి కదా..? వంటోండుడేంటని అనుకుంటున్నారా..? నిజమండి.. అది కూడా కట్టెల పోయ్యితో.. వంటవండిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. గ్యాస్ బండను మోస్తూ వంటవార్పులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు..పేద ప్రజల సంగతేంటీ ప్రధాని అంటూ నిలదీశారు.. ప్రజావ్యతిరేక పాలన నడిపించడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమా..? అంటూ నిలదిశారు. అసలేం జరిగిందంటే..? పూర్తి వివరాలను చదవాలంటే లోపల పేజీలో వార్తను చదవాల్సిందే. భారతదేశానికి మోడీ ప్రధాని కావడం మన దురదృష్టకరమని,

6లో..

## మన ఊరు-మన బడితో
# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- తెలంగాణ రాష్ట్ర విద్యాసంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి
- పాలేరు, కూసుమంచి హైస్కూల్ ను పరిశీలించిన శ్రీధర్ రెడ్డి



(కూసుమంచి-విజయం న్యూస్)

మన ఊరు - మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని తెలంగాణ రాష్ట్ర విద్యా,సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి పాలేరు, కూసుమంచి ఉన్నత పాఠశాలలో మను ఊరు మన బడి అభివద్ధి పనులను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరిస్తుందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి పాఠశాలలు అందుబాటులోకి వస్తారు.

6లో..



## ఖమ్మం రైల్వే స్టేషన్‌కు
# మహర్దశ

- నామ తనిఖీలతో రైల్వే అధికారుల్లో కదలిక
- స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- చిరు వ్యాపారులకు ఇజ్జత్ పాసులకు ఓకే
- స్టేషన్ కు 60 సీసీ కెమెరాలు మంజూరు
- త్వరలో ఎస్కలేటర్లు ప్రారంభం
- ప్లాట్ ఫారాల్లో అదనంగా అంబరిల్లా పనులు
- డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చేందుకు చర్యలు
- తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు
- మహిళా వెయిటింగ్ హాల్ ఏర్పాటును పరిశీలిస్తాం
- ఎంపీ నామకు రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ లేఖ

6లో..

# పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### ప్రతి వారం ప్రారంభోత్సవ పండుగలు చేయాలి

7లో..

### ఈనెల 10 నుంచి ప్రారంభోత్సవ పండుగ

### మే 10లోగా అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

### అధికారులకు ఆదేశించిన టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి

ఖమ్మం, మార్చి 3(విజయం న్యూస్):

మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడత కింద తీసుకున్న 426 పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి విద్యాశాఖ అధికారులు, వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఇఇ, డిఇ, ఏఇలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.





## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ మాలోత్ శకుంతల

**కారేపల్లి మార్చి3 (విజయం న్యూస్):**

కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ మాలోత్ శకుంతల ప్రారంభించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు రెండో విడుత కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. 18 ఏండ్లు పైబడిన వారందరికీ పరీక్షలు చేస్తారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు గ్రామంలో ప్రతి ఒక్కరు కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వైద్యాధికారులకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలోతు కిషోర్, ఎంపీడీవో ఎం. చంద్రశేఖర్, వైద్యాధికారి రంజి త్, ఎంపీఓ రాజారావు, సిహెచ్ఓ భద్రయ్య, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మంగారి గుడి నిర్మాణానికి నగదు వితరణ

**– బిఆర్ఎస్ నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు**

**కారేపల్లి మార్చి3 (విజయం న్యూస్)**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన గుడి నిర్మాణానికి సింగరేణి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బీసీ మండల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు దేవాలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటాచారికి శుక్రవారం అయిదు వేల116 రూపాయల నగదు వితరణ చేశారు.మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడికి సింగరేణి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నేత వెంకటేశ్వర్లు ఈనగదును గుడి నిర్మాణ బాధ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాన్ని నిర్వాహకులు త్వరగా పూర్తిచేయాలని ఆకాంక్షించారు.బ్రహ్మంగారి గుడి నిర్మాణం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ చైర్మన్ తుమ్మో జు రామమూర్తి మాట్లాడుతూ కాలజ్ఞాన ప్రదాత శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టామని,దాతలు ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణానికి విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మండలంలోనే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నాటినుండి నేటి వరకు లేదని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ దేవాలయ నిర్మాణాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలుకోర్చి చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికే దేవాలయం నిర్మాణం ముఖ్యమైన భాగాల పని పూర్తయిందని



పేర్కొన్నారు.ఇంకా అంతర్గత నిర్మాణ పనులతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు చేయవలసి ఉందన్నారు. ఇప్పటివరకు ఆర్థిక సాయం అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రచారి,అనంతోజు లక్ష్మణాచారి,పోలూరి రామాచారి,ఉపేంద్ర చారి, వాసు తదితరులు ఉన్నారు.

# పాలేరులో బీఆర్ఎస్‌కు షాక్

### పొంగులేటి వర్గంలోకి కొనసాగుతున్న వలసలు

### పార్టీకి, పదవికి రాజీనామా చేసిన రైతుసమితి తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు

### నాకు పదవులు వద్దు పొంగిలేటితోనే నా పయనం అంటున్న నేత



**తిరుమలాయపాలెం, మార్చి 3 (విజయం న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీకి వరస షాక్ లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే వైరా, ఇల్లందు, అశ్వరరావుపేట, మధిర నియోజకవర్గాలకు చెందిన ముఖ్యమైన నాయకత్వం బీఆర్ఎస్ పార్టీకి దూరం కాగా, ప్రస్తుతం పాలేరు నియోజకవర్గం వంతు వచ్చింది.. ఇప్పటి వరకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగిన తిరుమలాయపాలెం మండల రైతు సమితి అధ్యక్షుడు చావా శివరామక్రిష్ణ తన పదవికి రాజీనామా చేశాడు. ఆయనతో పాటు ఆయన వర్గీయులందరు పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, తిరుమలాయపాలెం మండలంలో కీలక నేత, బీరోలు సోసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటుండగా, మరో సీనియర్ నేత, నామా నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితురాలు మద్దినేని స్వర్ణకుమారి కూడా పొంగులేటి గూటిలో చేరిపోయారు. ఇప్పుడు కందాళ ఉపేందర్ రెడ్డి వర్గంలో కీలక వ్యక్తి శివరామక్రిష్ణ రాజీనామా చేయడంతో బీఆర్ఎస్ వనంలో పూలు రాలిపోయే పరిస్థితి కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇంతటితో వలసల జోరు ఆగుతుందా..? కొనసాగుతుందా..? ఈనెల 5న తేలనుంది. ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని నిర్వహించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఈనెల 5న పాలేరు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ ఆత్మీయ సమ్మెళన కార్యక్రమానికి భారీగా జనాన్ని తరలించే అవకాశం ఉంది. అందులో భాగంగానే కొంత మంది ముఖ్యనాయకత్వం పార్టీ మారే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**నాకు పదవులు వద్దు పొంగిలేటితోనే నా పయనం: శివరామక్రిష్ణ**

తిరుమలాయపాలెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చావా శివరామకృష్ణ తన పదవికి రాజీనామా చేశారు. 2021 సవంత్సరంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా పదవి చేపట్టిన శివరామకృష్ణ రెండు సవంత్సరాలు పదవిలో కొనసాగారు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనే తన ప్రయాణం ఉంటుందని, ఆయన మీద అభిమానంతోనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పార్టీ నాయకుడిగా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా రైతులకు, ప్రజలు సేవ చేసే అదృష్టాన్ని కలిపించిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాజీనామా పత్రంపై సంతకం చేశారు. ఆయన వెంట కొక్కిరేణి ఉపసర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం

### కాంగ్రెస్ అధికారం రాగానే రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

### ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తాం

### సాగునీటి కోసం అమరణ నిరాహార దీక్ష చేస్తున్న దండేపల్లి రైతులను పరామర్శించిన భట్టి విక్రమార్క

### నిమ్మరసం ఇచ్చి అమరణ నిరాహార దీక్ష విరమింపజేసిన భట్టి విక్రమార్క



**(మంచిర్యాల/ఖమ్మంప్రతినిధి–విజయం న్యూస్)**

సీఎం కేసీఆర్ నడిపిస్తున్న ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం ఆలోచన లేకుండా కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వ సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మంచిర్యాలలో సాగునీటి కోసం దండేపల్లి రైతులు అమరణ నిరాహార దీక్ష చేస్తుండగా వారిని పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దండేపల్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తామని హామినిచ్చారు. రైతుల కోసం పనిచేస్తున్నామంటూనే రైతుల నడివిరేంచుందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు రైతులకు అండగా నిలిచే ప్రభుత్వం ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని భరోసానిచ్చారు. అనంతరం అమరణ నిరహార దీక్ష చేస్తున్న దీక్షపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు ప్రేమ్ సాగర్ రావు, పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరావు,పుచ్చకాయల వీరభద్రం,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ రవి, బొడ్డు బొందయ్య,భోజడ్ల సతీష్, ముదుముంతల గంగరాజు యాదవ్, మద్ది వీరారెడ్డి, ఎదునూరి సీతారాములు, బాణాల లక్ష్మణ్, యరబోలు శ్రీనివాస్, హరి, పమ్మి అశోక్, టోనీ, భద్రం, రాహుల్ శ్రీనివాసరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు

# 'పది'లో నూరుశాతం ఫలితాలే లక్ష్యం

## విద్యార్థుల తల్లిదండ్రులకు వేక్ అప్ కాల్ చేయాలి

## రాష్ట్ర పరిశీలక బృంద కన్వీనర్ వెంకటరెడ్డి

## తొలిమెట్టు' ప్రగతిని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు బాల మురళి



**(కూసుమంచి-విజయం న్యూస్)**

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూరుశాతం ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర పరిశీలన బృందం కన్వీనర్ యనాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కూసుమంచి ఉన్నత పాఠశాల, కూసుమంచి ప్రాథమిక పాఠశాల, కూసుమంచి కేజీబీవీ, జీళ్లచెర్వు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించి వారికి సలహాలిచ్చారు. ప్రాథమిక స్థాయిలో తొలిమెట్టు కార్య క్రమం అమలు తీరును పరిశీలించారు. కూసుమంచి, జీళ్ల చెర్వు ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది విద్యార్థు "లను ఏ,బీ,సీ గ్రూపులుగా విభజించాలన్నారు. ఉదయం, సాయంత్రం సమ యాల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని తెలిపారు. ఒకసారి ప్రతి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి ప్రగతి గురించి వివరించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు తెల్లవారు జామునే ఫోన్ చేసి పిల్లలను లేపి చదవించాలన్నారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోని వారిని ప్రోత్సహించాలన్నారు. గతంలో ఎన్నడులేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా పది విద్యార్థులకు అల్పహారాన్ని అంది స్తుందని తెలిపారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఈ ఏడాది పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అభ్యాస దీపికలు రూపొందించిందని అవి విద్యార్థులందరికీ అందేలా చూడాలన్నారు. ప్రాథమిక పాఠశాల్లో తొలిమెట్టు కార్యక్రమం నిరంతర పక్రియ అని దీనిని ప్రతిష్టంగా అమలు పర్చాలని ఉపాధ్యాయులను కోరారు. భద్రాద్రి, ఖమ్మం జిల్లాలో ఈ నెలాఖరు వరకు ఐదు బృందాలు పాఠశాలలను సందర్శించి పదో తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధత చేసే దానిపై అవగాహన కల్పించి, తొలిమెట్టు కార్యక్రమం అమలను పరిశీలిస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బృందం సభ్యులు కే. బాల మురళీ, కే వెంకటయ్య, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏ ఎంవో) కేశవపట్నం రవికుమార్, ఎంఈవో బీవీ రామాచారి, హెచ్ఎంలు రేల విక్రమ్ రెడ్డి, రాంచంద్రు, అజితకుమారి తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధర తగ్గించే వరకు ఆందోళనలు..

## టిఆర్ఎస్ మండల కమిటీ

**చంద్రుగొండ, మార్చి3(విజయం న్యూస్):**

పెంచిన గ్యాస్ ధరల్ని తగ్గించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని బిఆర్ఎస్ మండల కమిటి స్పష్టం చేసింది. శుక్రవారం జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్తో కట్టెలపొయ్యిపై వంటవార్పును బిఆర్ఎస్ మండల కమిటీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ....కేంద్రం విధనాలతో పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. జాతీయవాదం పేరుతో సామాన్యుల నడ్డి విరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోడి వల్ల పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు దార వెంకటేశ్వరరావు(దారాబాబు), ఉప్పతల ఏడుకొండలు, నాయకులు సయ్యద్ రసూల్, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్ రావు, జడ వెంకయ్య, భూపతి రమేష్, గుగులోత్ రాములు, బానోత్ రన్య, పూసం వెంకటేశ్వర్లు, లంకా విజయలక్ష్మి, భూపతి శ్రీనివాసరావు, గుగులోత్ రమేష్, ఉన్నం నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై బిఆర్ఎస్ మండల నేతల ఆగ్రహం.. రోడ్లపై కట్టెల పొయ్యితో నిరసనలు..



**చంద్రుగొండ ఫిబ్రవరి 3(విజయం న్యూస్):**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన కూడలి నందు రహదారిపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వంట గ్యాస్ ధర పెంచడంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధర పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ బి ఆర్ మండల నాయకులు పెద్ద ఎత్తున వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధర పెంచడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధర పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ నేతలు వ్యతిరేకిస్తూ రోడ్లపైకి వచ్చి పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ మండల నాయకులు చేపట్టిన నిరసన గా రోడ్లపైకి వచ్చి ఖాళీ సిలిండర్ల ప్రదర్శన చేస్తూ ..పెద్ద ఎత్తున నిరసనగా మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఉప అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, టిఆర్ఎస్ యువజన నాయకులు భారత రాంబాబు, మండల ఎస్.సి సెల్ యువజన నాయకులు చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు , వీరాబోయినఅప్పారావు, రహీం, కొండటి నరసింహా ,తిరుణహరి .రంగారావు, వెంకటేశ్వర్లు ,వాడే.రాంబాబు, లకవత్ కృష్ణ, పర్స యేసు, జములయ్య ,నాగు, ప్రకాష్, పాడ్యా రామదాసు, బొప్పి ముక్తేశ్వరావు ,పింగళి శీను తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

## ఏర్పాట్ల పరిశీలించిన పొంగులేటి వర్గీయ నాయకులు



**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గ స్థాయి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈనెల 5వ తేదీన తిరుమలాయపాలెం మండల కేంద్రం ప్రధాన రహదారి ప్రక్కన గల మైదానంలో జరగనున్న ఈ సమ్మేళన ఏర్పాట్లును పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలరావు, కొప్పుల చంద్రశేఖర్, కొడాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, సాగర్ తదితర నేతలు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో శీనన్న అభిమానులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కావాల్సిన సౌకర్యాలు అందేవిధంగా ఏర్పాట్లు చేయిస్తున్నారు.

### నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. తదనంతరం సత్తుపల్లి ఎం.ఆర్. గార్డెన్ లో జరిగే రైట్ ఛాయిస్ సెమినారు కు హాజరవుతారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే కందాళ...

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలం ఆగ్రహరం గ్రామంలోని పచ్చిగోళ్ళ ఉమరాణి ఇటీవలే మరణించగా, తెరాస పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ ఇన్సూరెన్స్ రూ. 2లక్షల చెక్కును పార్టీ మంజూరు చేసింది. ప్రమాదభీమా ద్వారా వచ్చిన చెక్కును పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేతుల మీదగా శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ఉమరాణి భర్త సైదులుకి అందజేశారు. కార్యకర్తలకు, ప్రజలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రజలందరికి భరోసా పార్టీ సభ్యత్వమేనని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

# మోడీ పాలనలో మళ్లీ కట్టెల పోయి దిక్కు

## ధరల నియంత్రణలో బీజేపీ సర్కారు విఫలం

## సామాన్య ప్రజానీకానికి గుదిబండగా గ్యాస్ బండ

## కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పిడికిలి బిగించిన గులాబీ సైన్యం

**కారేపల్లి మార్చి3 (విజయం న్యూస్):**

పేదల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసింది. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది. తరచూ సిలిండర్ ధర పెంచుతూ వంటింట్లో మంట రేపుతోంది. సిలిండర్ పై మళ్లీ ధరలు పెంచడం దారుణమైన చర్య. పెరిగిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపునకు, వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం శుక్రవారం కారేపల్లి మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన, ర్యాలీ చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్నీ పెద్ద ఎత్తున చేపట్టారు. గ్యాస్ స్టవ్‌లపై కట్టెలు పెట్టి మోదీ ప్రభుత్వం పై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పేదలకు పెను భారంగా మారిన పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు, మహిళ నాయకులు మాట్లాడుతూ గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరలతో ప్రజలకు గుండె దడ వస్తోందన్నారు. మోదీ పాలనలో వంట గదుల్లో మంటలు పుడుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచి దేశ ప్రజలపై దొంగ దాడి



చేస్తోందని ధ్వజమెత్తారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయలేని దౌర్భాగ్య పాలనలో దేశం ఉందన్నారు. బిజెపిని గెలిపిస్తున్నందుకు దేశ ప్రజ లకు మోడీ రిటర్న్ గిఫ్టుగా గ్యాస్ ధరలు పెంచి ఇస్తున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన 2014లో రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1150కు చేరిందని విమ ర్శించారు. ఇది గాక సిలిండర్ తీసుకు వచ్చిన బోరు రూ.30 నుండి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని దీంతో గ్యాస్ సిలిండర్‌కు రూ.1200 చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇదిలా ఉం డగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌కు ఏకంగా రూ.350 పెంచారని దీంతో హొటళ్లు, టిఫిన్ బండ్లు, పకోడి, బజ్జీ, మసాలా బండ్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బం ది పడుతున్నాన్నారు. ఈ గ్యాస్ ధర పెంపు తో వారి వారి వృత్తులను మానివేసే రోడ్డు న పడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెం టనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాఉద్యమాన్ని ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. రానున్న రోజుల్లో బిజెపి నాయకులను మహిళలు తరిమి కొడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ పాండ్య నాయక్, భూక్య సోని జంలా, సర్పంచ్ లు భూక్య రంగా రావు, అజ్మీర నాగేశ్వరరావు, పిల్లమర్రి స్వర్ణ వీరన్న, గుగులోత్ పద్మ మంగ్య, సొసైటీ డైరెక్టర్ లు దేగల ఉపేందర్, మర్శకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, సాది ఖాన చైర్మన్ షేక్ సఫీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, బిసి, ఎస్సి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగేంద్ర బాబు, మహిళ నాయకులు బాణోత్ పద్మావతి, పప్పుల నిర్మల, తోటకూరి శోభ, చాందిని, గ్రామశాఖ అధ్యక్షుడు బాణోత్ వీరన్న(చక్రం), జాల సాంబ, బాణోత్ భాస్కర్, సక్కు, అదేర్ల రామారావు, చందర్, యువజన నాయకులు బాణోత్ మంగిలాల్, జూపల్లి రాము, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల పాలిట శాపంగా గ్యాస్ ధరలు: ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ మార్చి03 (విజయం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో శుక్రవారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కట్టెల పోయి, కట్టెలతో కావడి, నెత్తిపై కట్టల మోపు మోసి మహిళల ఖాళీ గ్యాస్ సిలిండర్లతో తల్లాడ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి వంటావార్పు వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ సామాన్యుల నడ్డి విరిచి బడా పారిశ్రామికవేత్తలు ఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని వంట గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్య కుటుంబ గృహిణిలకు వంట గ్యాస్ గుదిబండగా భారీ కట్టెల పోయే దిక్కుగా మారే విధంగ కేంద్రం బిజెపి వైఖరి తయారైందని తెలిపారు.వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి పేదలపై భారం వేస్తూ పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బీజేపీ సర్కారు రాయితీలకు చరమగీతం పాడుతూమోయలేని భారాన్ని మోపుతూ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ, సామాన్యుల నడ్డివిరుస్తున్నదని, అన్ని వర్గాలను ఇబ్బందిపెడుతున్నదని మండిపడ్డారు. అచ్చేదిన్ అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ సర్కారు పనిచేస్తుంటే కేంద్రం మాత్రం ధరలు పెంచి సంక్షోభం సృష్టిస్తున్నదని దుయ్యబట్టారు. 'మోదీ హటావో.. దేశ్ బచావో' అంటూ నినదించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 13 సార్లు గ్యాస్ ధరలను పెంచి 450 గా ఉన్న గ్యాస్ ధరలు 1200 రూపాయలుగా పెంచి సామాన్యుడిని నడ్డి విరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, జడ్పీటీసీ దిరిసాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగులు,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, సర్పంచులు అయిలూరి లక్ష్మి, బద్ధం నిర్మల,తూము శ్రీనివాస రావు,బి. ఆర్.యస్ యూత్ మండల అధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి, బి. ఆర్. యస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు దూపాటి నరేష్ రాజు, యస్. సి. సెల్ మండల ప్రధాన కార్యదర్శి వరపర్ల ఉదయ్, వార్డు మెంబెర్ తేల్లూరి. రఘు,సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నీళ్ల ఎద్దడి తీరేదెన్నడు..?

**(ములుగు/నూగురు వెంకటాపురం/మార్చ్ 3/విజయం న్యూస్)**

మంచి నీళ్ల సమస్యతో వెంగళరావుపేట గ్రామస్తులు, మహిళలు ఖాళీ బిందెలతో వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై శుక్రవారం బైఠాయించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా గత వారం రోజులుగా ఆ గ్రామానికి నిలిచిపోయిందని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు నీళ్ల తిప్పలు తప్పడం లేదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒక గడియ వ్యవధి పాటు సాగిన ధర్నాతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న భగీరథ జేఈ శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్ నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.



# రాములోరి పెళ్లికి గోటి తలంబ్రాలు..

**ఏన్కూరు మార్చ్ 3 (విజయం న్యూస్)**

భద్రాచలం సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలను పాదయాత్ర గా తీసుకువెళుతున్నారు.. మండల పరిధిలోని తూతక లింగన్నపేట గ్రామ భక్తులు రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణానికి నెల రోజులు గా గోళ్ళతో వలిచి తలంబ్రాలను తయారు చేశారు..శుక్రవారం ఆ గోటి తలంబ్రాలను భక్తులందరూ కలిసి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి కోలాట బృందం తో ఊరేగింపుగా రాములవారిని గోటి తలంబ్రాలను భద్రాచలం నడుచుకుంటూ పాదయాత్ర గా బయలుదేరారు..ఈ కార్యక్రమంలో రామాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఇల్లూరి ఆదినారాయణ ఆళ్ల సుబ్బారావు కట్టా నాగేశ్వరరావు కొవ్వూరు నాగేశ్వరరావు కట్టా ఖాదర్బాబు మండేపూడి సూర్య నారాయణ నల్లమోతు రామారావు భజన బృందం సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీని అందజేసిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలైన జట్టుకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ట్రోఫీ నీ అందజేశారు. బంజారా యూత్ అధ్వర్యంలో జరిగిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలైన ఎన్బికే టీం ట్రోఫీని అందజేసి టీమ్ ను అభినందించారు. ఇలాంటి టోర్నమెంట్స్ మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దినేని వెంకట రమణ, వీరు నాయక్, మందడపు నర్సింహా రావు తదితరులు ఉన్నారు.



## షర్మిలమ్మను ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యం

**- సత్తుపల్లిలో పాగా వేసేందుకు వైఎస్ఆర్ టీపీ సిద్ధం**

**- సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత**

**సత్తుపల్లి మార్చి03 (విజయం న్యూస్)**

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను ముఖ్యమంత్రిగా చూడటమే తమ ధ్యేయమని ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత అన్నారు. శుక్రవారం తల్లాడలో పార్టీ మండల అధ్యక్షులు వడ్డే రామారావు అధ్యక్షతన ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలను అందించారన్నారు. మరలా అటువంటి సువర్ణపాలన రావాలంటే వైఎస్ షర్మిలమ్మ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. షర్మిలమ్మ పాదయాత్ర చేస్తూ ప్రజల్లో దూసుకుపోతుంటే ప్రభుత్వం ఓర్వలేక అనేక కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లోనే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ టీపీకి మంచి ఆదరణ ఉందని, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తుపల్లిలో పాగా వేస్తామని వెల్లడించారు. సత్తుపల్లిలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని, వారిని ఓడించడానికి ప్రజలు ఎప్పుడుఎప్పుడా అని ఎదురుచూస్తున్నారన్నారు. ఇకనుండి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని, మంచి రోజులు వస్తాయని ఎవరూ అధైర్య పడొద్దన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వడ్డే రామారావు, బండి బాలశౌరి, బొగ్గుల కృష్ణారెడ్డి, కోసూరు రామారావు, బొంతు వేణు, తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతలను కాపాడాలి..

**ఏన్కూరు మార్చి 3 (విజయం న్యూస్)**

తెలంగాణాలో శాంతిభద్రతలు క్షీణించి మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని రోజు రోజుకూ రైతులు విద్యార్థులు మహిళల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఏనుకూర్ ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.. రాష్ట్రంలో విద్యార్థులపై లైంగిక దాడులు పెరిగి ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతులు అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్య లు చేసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం పట్టనట్లు ఊరుకుంటుందని మున్ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు..అనంతరం గత వారం రోజులుగా ఆత్మహత్య లు చేసుకున్న విద్యార్థులకు మౌనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేశ్ నరుకుళ్ల వెంకటేశ్వర్లు చింతనబోయిన రాందాస్ గుగులోట్ శశికిరన్ మోరెబోయిన కృష్ణ చెరుకూరి నర్సింహారావు బొల్లి వెంకటేశ్వర్లు పాపారావు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

## ఐసిడిఎస్‌ను రక్షించాలి.. అధిక బడ్జెట్ను కేటాయించాలి

## రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఖమ్మం జిల్లాలో విజయవంతం

## సమ్మె ముగింపు సందర్భంగా భారీ మానవహారం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లితుమ్మ విష్ణువర్ధన్ కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్య పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాజెక్టులలో విజయవంతంగా సమ్మె జరిగిందని సమ్మె ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో భారీ మానవహర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లిఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ..నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ఐసిడిఎసన్ను నిర్వీర్యం చేసి, పేద ప్రజలతో పాటు అంగన్వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కల్గించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇంతటి ప్రమాదకరమైన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదు. పైగా రాష్ట్రంలో వేగవంతంగా అమలు చేయాలని చూస్తున్నది. రాష్ట్రంలో తనపరిధిలో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు.పర్మినెంట్, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించలేదు. సంవత్సరాల తరబడి టిఎడిఎలు, ఇతర బిల్స్ చెల్లించడం లేదు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ రాష్ట్రంలో చెల్లించడం లేదు. ఇంకా అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సందర్భంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆధ్వర్యంలో గవర్నర్ పాలనలో అంగన్వాడీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం 13 రోజులు సమ్మె చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా అంగన్వాడీ ఉద్యోగులు అనేక పోరాటాలు చేశారు. ఈ పోరాటాల ఫలితంగా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు అంగన్వాడీ ఉద్యోగులను ప్రగతి భవన్కు పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి గారు అనేక హామీలు ఇచ్చారు. అంగన్వాడీ వర్కర్ అనే పదం లేబర్ పదం చులకనగా ఉందని అంగన్వాడీ టీచర్స్గా పేరు మార్చారు. పేరు మారితే జీవితాలు మారుతాయని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా వేతనాలు, ఇతర సౌకర్యాలు వస్తాయని అంగన్వాడీ ఉద్యోగులు ఆశ పడ్డారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేసింది. మళ్ళీ గౌరవ వేతనమే చెల్లించింది. ఉన్నత విద్య చదివిన వారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇంకా అనేక హామీలను ప్రభుత్వం ఇచ్చింది. తర్వాత ఇవేమీ అమలు చేయకపోగా అంగన్వాడీ ఉద్యోగులు అయినందుకు ఆసరా పెన్షన్, కళ్యాణలక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేశారు. తర్వాత




2021 అసెంబ్లీ సమావేశంలో అంగన్వాడీ ఉద్యోగులకు 30 శాతం పిఆర్సి వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దీంతో పర్మినెంట్ అవుతామని అంగన్వాడీలు ఆశపడ్డారు. కానీ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల ఆశలను వమ్ము చేసింది. అంగన్వాడీలను పర్మినెంట్ చేయకుండా ప్రస్తుతమున్న గౌరవ వేతనానికే 30 శాతం పిఆర్సిని ప్రభుత్వం చెల్లించిందని దీనివల్ల రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరి సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్.విటల్, పి. మోహన్ రావు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రమ్య, కే.సుధారాధ, యూనియన్ నాయకులు పాపారాణి, రత్నకుమారి, విజయలక్ష్మి, ఉమా, జి.రమా, ఉదయశ్రీ, మండల నాయకులు వీరన్న, ఎర్ర మల్లికార్జున్, పవన్, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**- 157 మందికి గాను రూ.59.96 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..**

**- నేటి వరకు 4276 చెక్కులకు గాను రూ. 18.58 కోట్లు పంపిణీ.**

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)**



వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్‌కి స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు దరఖాస్తు చేసుకుని మంజూరైన చెక్కులను వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేశారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన మొత్తం 157 మందికి గాను రూ.59.96 లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు 4276 చెక్కులకు గాను రూ. 18.58కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. గతంలో రూ.10వేలు మంజూరు అయితే చాలా గొప్ప విషయం అని అన్నారు. స్థానిక శాసన సభ్యుడిగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ప్రవాహం నిర్విరామంగా కొనసాగుతుందని, ఇలానే కొనసాగుతూనే ఉంటుంది అని స్పష్టం చేశారు. పేదరికంలో ఉండి అతి కష్టం మీద వైద్య చేయించుకున్న వారికి ఆర్థిక సహకారం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఅర్ కల్పించిన మంచి సదవకాశం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్నామని, అక్కడక్కడ కొన్ని సందర్భాల్లో అత్యవసర సందర్భాల్లో ఇతర ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం చేదోడుగా ఉండాలని సీఎంఆర్ఎఫ్ ను కల్పించిందన్నారు. ప్రజల సౌకర్యార్థం క్యాంపు కార్యాలయంలో నిత్యం ఒక వ్యవస్థ సీఎంఆర్ఎఫ్ కోసమే పని చేస్తుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని మరింతగా సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి,ఏఎంసీ చైర్మన్ శ్వేత, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, షకీనా, ఇస్సాక్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించేవరకు పోరాడుతాం..

ములుగు/నూగురు వెంకటాపురం/విజయం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించే వరకు పోరాడుతామని భారాస మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిపై ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజలపై గ్యాస్ భారాన్ని మోపుతుందని ఆరోపించారు. ఎనిమిది దఫాలు గ్యాస్ ధరను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. మునుపెన్నడు ఈ విధంగా లేదని ప్రభుత్వ తీరుని ఎద్దేవ చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, భారాస పార్టీ సర్పంచులు పూనెం శ్రీదేవి, చిడెం యామిలి, సొర్లం సమ్మయ్య, తుర్స సూరిబాబు, బిఆర్ఎస్ మండల నాయకులు పిల్లారిశెట్టి మురళి, దర్ర దామోదర్, నాగేశ్వరరావు, శివాజీ,పెనుమత్స మాధవి,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# నడిరోడ్డుపై వంటోండిన మంత్రి పువ్వాడ




(మొదటిపేజీ తరువాయి..)

మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి పేద,మధ్య తరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపిందనీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు.గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంచడం పట్ల బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం ధర్నా చౌక్ నందు బీఆర్ఎస్ నగర పార్టీ అధ్వర్యంలో చేపట్టిన నిరసనలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి, గ్యాస్ సిలిండర్ కటౌట్లు... సిలిండర్లతో.. వంట వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఏడాదిలో ముడు సార్లు గ్యాస్ ధరలు పెంచితే కనీసం ఒక్క బీజేపీ నాయకుడు కూడా మాట్లాడలేదని, సామాన్య ప్రజల బాధలు మోడీ లాంటి వాళ్లకు ఏం తెలుస్తాయి అని, టోటల్ గ్యాస్ పేరుతో ఆదాని గ్యాస్ కు కట్టబెట్టేందుకే ధరల పెంపు అని ఆరోపించారు. చిరు వ్యాపారాలు చేసుకునే వారు వినియోగించే కమర్షియల్ సిలిండర్ పై రూ.350 పెంచితే వారి జీవనం ఎలా సాగుతుందని, నేడు లక్షల కుటుంబాలు రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేకునే వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని వారిని సైతం వదలకుండా వారి నడ్డి విరిచేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధనకు గానీ, సాధించుకునేందుకు గానీ, తెలంగాణ ఉద్యమంలో గానీ ఎలాంటి సంబంధం లేని బండి సంజయ్ కూడా మాట్లాడుతాడు అని, కనీస అవగాహన లేకుండా నోటి నిండా తంబాకు బుక్కి సొల్లు వాగడం తప్ప నేడు మీరు రూ.50 ధర ఎందుకు పెంచావో చెప్పాలన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనంను ఒక ఏడాదిలోనే తీసుకొచ్చి ప్రజలకు జన్ ధన్ ఖాతాల్లో దన్ దన్ మని వేస్తా అన్నావు గా ఏమైంది... నీ జన్ దన్ అని ప్రశ్నించారు.

ఉల్లి గడ్డల ధరలు పెంచితున్నందుకు నిరసన తెలిపిన రైతులను ఉద్దేశించి కేంద్ర మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ బాధ్యతా రహితంగా నేను ఉల్లిగడ్డలు తినను అని అనడం సిగ్గు చేటన్నారు. నువ్వు తినకపోతే ధరలు పెంచేస్తారా... పాలు, పెరుగు ఆఖరికి చేనేత పై కూడా 5శాతం పన్ను విధించడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ ప్రధాని గా ఉన్న సమయంలో గ్యాస్ ధర రూ.50 పెంచితే ప్రస్తుత మంత్రి స్మృతి ఇరానీ నాడు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గగ్గోలు పెట్టిందని మరి ఇప్పుడు మీరు చేసింది ఏంటని ప్రశ్నించారు. ధరలు పెంచడంలో మీరు కాంగ్రెస్ ను మించిపోయారని విమర్శించారు. ఆ మహానుభావుడి మాటలు నమ్మి సిలిండర్ లు తీసుకున్నారు.. కట్టెల పొయ్యి ఉన్న వారికి బలవంతంగా సిలిండర్ లను అంటగట్టి మరీ పేదలను గ్యాస్ కు అలవాటు చేసి నేడు ధరలు పెంచేశారని విమర్శించారు. ఒంటికొమ్ము శొంఠి కాయ కాబట్టి పేద కుటుంబాల సమస్యలు వాళ్లకు తెలియవు అని అన్నారు. ప్రధాని మోడీ మిత్రుడు అదానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకే ఈ ధరల పెంపు అని, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నేడు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. 75సంవత్సరాల స్వతంత్ర పాలనలో... సిలిండర్ పై సంవత్సరానికి 100 రూపాయలు పెంచిన ఘనత కేవలం ప్రధాని మోడీకే దక్కుతుందను, బిజెపి అధికారంలోకి రాకముందు... 8 సంవత్సరాల క్రితం కేవలం 410 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు 1160 రూపాయలకు చేరుకుందనీ అన్నారు. స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో ఇంతగా ధరలు పెంచిన ప్రధాని ఎవరు లేరనీ, గడిచిన 8 సంవత్సరాలలో సిలిండర్ పై 800 రూపాయలు పెంచిన మహానుభావుడు ప్రధాని మోడీ అని అన్నారు. ధరల పెంపు పైన దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం... పేద మధ్యతరగతి ప్రజల బాధలను పట్టించుకోవడం లేదనీ,పెరిగిన ధరలను తగ్గించేందుకు చర్యలు కూడా తీసుకోవడం లేదనీ అన్నారు. అదానికి దోచి పెట్టేందుకు పేద మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపారనీ, మన రక్తపు ముద్దను మోడీ గుజరాత్ కు దోచిపెడుతున్నారనీ అన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ గారు ఆసరా పింఛన్లు.. కళ్యాణ లక్ష్మి... కెసిఆర్ కిట్స్.. వ్యవసాయానికి ఉచిత కరెంటులతో.. తెలంగాణలో ఆకలికేకలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంటే.. ప్రధాని మోడీ పెట్రోల్, గ్యాస్, పప్పులు, నిత్యావసర ధరలు పెంచి... దేశ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారనీ దుయ్యబట్టారు. గ్యాస్ సిలిండర్ ధరను రూ. 1160 నుంచి 8 వందలకు తగ్గించాలనీ, అప్పటి వరకు ఉద్యమాన్ని ఆపబోమనీ హెచ్చరించారు. గ్యాస్ పెంపు ధరలను దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంన్నారని, పెరిగిన ధరలు తగ్గించే వరకు ఆడబిడ్డలు చేపట్టే ఉద్యమానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందనీ తెలిపారు. రాష్ట్రంలో ఓవైపు సంక్షేమ పథకాలతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని సీఎం కేసీఆర్ గారు చర్యలు తీసుకుంటుంటే.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుపేద మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పీలుస్తుందనీ అన్నారు. పెంచిన ధరలు తగ్గించేవరకు ఈ పోరాటం ఆగదనీ హెచ్చరించారు.నేడు దేశంలో ప్రజాస్వామ్యంగా ఎన్నిక కాబడిన ప్రభుత్వాలను దొడ్డి దారిన కుల్చుతున్నది మోడీ ప్రభుత్వ కాదా అని ప్రశ్నించారు. మన రాష్ట్రం మీద కూడా విషం చిమ్మే ప్రయత్నం చేశారని కానీ దాన్ని ముఖ్యమంత్రి కేసీఅర్ ముందుగానే పసిగట్టి మీడియాకు పట్టించారని, తనకు ఉన్న సమాచారంతో అడ్డుకుని వారి కుటిల ప్రయత్నాన్ని నిరోధించగలిగారని అన్నారు. అందుకే దేశంలో జరుగున్న లూటిని ఆపాలంటే బీఆర్ఎస్ రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని అమ్మే సంస్కృతి నుండి కాపాడుకునే సంస్కృతి రావాలంటే బీఆర్ఎస్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజలకు భీమా గా నిలిచి ఉన్నఎల్ఐసీ సంస్థను నేడు అమ్మేసి సిగ్గులేకుండా మరిన్ని అమ్మలని చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చువిజయ్ కుమార్, ఖమ్మం వ్యవసాయమార్కెట్ చైర్మన్ శ్వేత, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పోరేటర్లు, పార్టీ నాయకులు హాజరైయ్యారు.

# మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి..)

అంచెలంచెలుగా అన్ని పాఠశాలలను అభివద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో 9200 పాఠశాలల్లో పనులు ప్రారంభమైయ్యయన్నారు. పాఠశాలలను అభివద్ధి చేయడంతో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. పాలేరు పాఠశాలలో గతంలో 25 మంది ఉంటే నేడు సుమారు 300 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రస్తుతం ఐదు తరగతుల గదులు నిర్మాణంలో ఉన్నాయి.. ఇంకా అవసరం ఉందన్నారు. వాటిని కూడా మంజూరు చేస్తామన్నారు. ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రతీ తరగతి గదిలో నాలుగు ఫ్యాన్లు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూసుమంచి ఉన్నత పాఠశాలకు కూడా సోలార్ ప్లాంట్ పెట్టినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు దేశంలోనే నంబర్ వన్ గా ఉండేలా ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారు. కరోనా తర్వాత ఏర్పడిని విద్యాలోటు అనేక కార్యక్రమాల ద్వార భర్తీ చేస్తున్నామన్నారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో సోలార్ ప్లాంట్ సామర్థ్యం ఐదు కేవీ వాట్లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏ ఎంవో) కేశవపట్నం రవికుమార్, డీఈవో సోమశేఖర శర్మ, ఎంఈవో రామాచారి, హెచ్ఎంలు రేల విక్రమ్ రెడ్డి, గంగభవాని , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఖమ్మం రైల్వే స్టేషన్‌కు మహర్ధశ

**ఖమ్మం, మార్చి 3(విజయంన్యూస్):**
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే కి రాసిన లేఖలు, చేసిన తనిఖీలు, సూచనలతో ఎట్టకేలకు రైల్వే ఉన్నతాధికారుల్లో కదలిక వచ్చింది. దీంతో ఖమ్మం రైల్వే స్టేషన్ కు మహర్ధశ పట్టబోతుంది. అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం రైల్వేస్టేషన్‌ను తిరిగి మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తాజాగా ఎంపీ నామకు రాసిన లేఖలో దక్షిణ మధ్య రైల్వే చీఫ్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్పష్టం చేశారు. ఖమ్మం రైల్వేస్టేషన్ లో ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు మెరుగు పర్చడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టి, పనులను వేగవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పనులు పూర్తి చేసుకున్న ఎస్కలేటర్లను కూడా త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని, తద్వారా వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు తొలగిపోతాయని చెప్పారు. గతంలో ఎంపీ నామ స్వయంగా ఖమ్మం రైల్వే స్టేషన్ ను సందర్శించి, ప్రయాణీకులతో, సంబంధిత అధికారులతో మాట్లాడి స్టేషన్లో జరుగుతున్న ఎస్కలేటర్లతో పాటు వివిధ అభివృద్ధి పనులను అధికారులతో కలసి తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనుల తనిఖీ సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలు గురించి ఎంపీ నామ సంబంధిత ఉన్నతాధికారులకు లేఖ ద్వారా తెలియజేయడంతో పాటు రైల్వే మంత్రిని, ఉన్నతాధికారులను కూడా కలసి, ఖమ్మం స్టేషన్ లో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాగా తాజాగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఖమ్మం స్టేషన్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు గురించి నామకు ప్రత్యేకించి రాసిన లేఖలో స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ లో 8 సీసీ కెమెరాలు మాత్రమే ఉన్నాయని, నిర్భయ నిధులు కింద అదనంగా 60 సీసీ కెమెరాలు మంజూరు చేశామని జైన్ తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన పనులను అతి త్వరలోనే చేపట్టడడం జరుగుతుందని తెలిపారు. ఇంకా స్టేషన్ లోని ప్లాట్ ఫారంలలో అదనంగా అంబరిల్లా వర్క్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. చాలా కాలంగా పని చేయని సుజల స్రవంతి డ్రింకింగ్ వాటర్ కౌంటర్లు ను ఐఆర్ సిటిసి మంజూరు చేసిందని, అయితే లైసెన్స్ రుసుం చెల్లించని కారణంగా వారి కాంట్రాక్టు రద్దు చేయడం జరిగిందని, కొత్తగా నాలుగు ఆటోమేటిక్ వాటర్ వెండింగ్ మిషిన్లను ఏర్పాటు చేసేందుకు రెండుసార్లు టెండర్లు పిలిచినా ఎలాంటి స్పందన రాలేదని, మళ్ళీ టెండర్లు పిలుస్తామని జైన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక జనరల్, మరోక ఉన్నత స్థాయి వెయిటింగ్ హాళ్లు అందుబాటులో ఉన్నాయని, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మహిళలకు వెయిటింగ్ హాల్ ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పారు. అంతేకాకుండా గార్డెనింగ్, ప్లాంటేషన్ పనులు నిర్వహించి, స్టేషన్లో పారిశుద్యాన్ని పూర్తి స్థాయిలో మెరుగుపర్చుడం జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా లేని పేద ప్రయాణీకులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే ప్రయాణీకులకు ఇజ్జత్ పథక కింద నెలవారీ సీజన్ టిక్కెట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించి, సీజన్ టిక్కెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి రైల్వే,మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, కాల్వల్లో మురుగునీటి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పరిశీలన జరుగుతుందన్నారు.



## హ్యాపీ కిడ్స్ పాఠశాలలో "కందాల ఉపేందర్ రెడ్డి" బహుమతుల ప్రధానం

**ఖమ్మం రూరల్, మార్చి 3 (విజయం న్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం వరంగల్-రోడ్డు నందు గల హ్యాపీ కిడ్స్ పాఠశాల్లో నిర్వహించిన యానివల్ డే కార్యక్రమాన్నికి ముఖ్య అతిధిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి,యానివల్ డే సందర్భంగా జరిగిన ఆట పోటీలో గెలుపొందిన విజేయతలకు పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి బహుమతులను అందజేసినారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులంటూ చిన్నారులను తీర్చిదిద్దే క్రమంలో హ్యాపీ కిడ్స్ పాఠశాల యాజమాన్యం విద్య, క్రీడలు అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేస్తున్నారని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ భవనంపై నుంచి పడ్డ టెన్త్ క్లాస్ విద్యార్థి

### - విద్యార్థికి తీవ్రగాయాలు..ఆసుపత్రికి తరలింపు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన సాయి శరణ్య అనే విద్యార్థి మూడో అంతస్తు నుంచి కింద పడింది. పదవ తరగతి చదువుతున్న సాయి శరణ్య విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. సంఘటన తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విద్యార్థిని కిందపడటంపై పలుఅనుమానలను వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు కిందపడింది.. లేదంటే ఏదైనా కారణాలు ఉండోచ్చా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితేఈ సంఘటన విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. వారి పిల్లల క్షేమం కోసం పాఠశాలకు ఫోన్ల ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. అలాగే అందుబాటులో ఉన్నవారు స్కూల్‌కు వెళ్లి మాట్లాడుతున్నట్లు సమాచారం.

## బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

### సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడిన బీజేపీ నాయకులు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**




ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గిరిజన మహిళ డాక్టర్ ప్రీతి ఆత్మహత్య కారకులైన సైఫ్ ను ఉరితీయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ పాలన వచ్చాక దళితులకి గిరిజనులకి జీవించే హక్కును కాలరాస్తున్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు దళితులపై గిరిజనులపై దాడులు అకృత్యాలు చేస్తూ ఉండటం చాలా బాధాకరం డాక్టర్ ప్రీతి గిరిజన మహిళ అయినటువంటి ఆమెపై సైఫ్ అనే వ్యక్తి రాగింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న కాలేజీ యాజమాన్యానికి చెప్పిన పట్టించుకోకపోవడం పోలీసులకు చెప్పినా పట్టించుకోకపోవడం ఆమె ఆత్మహత్యకు కారకులైనారు కాలేజీ యాజమాన్యంపై సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరపాలని అదేవిధంగా నిందితుడికి కఠినమైన శిక్ష ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఇంత పెద్ద సమస్య జరిగినా కూడా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఇది ఒక చిన్న విషయం అని చెప్పి అనటం చాలా బాధాకరమైన విషయం. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గెంటల విద్యాసాగర్,దొడ్డ అరుణ, శ్యామ్ రాథోడ్, నున్న రవి, అత్తి విజయ రెడ్డి, రవి రాథోడ్, వేల్పుల సుధాకర్, మేక సంతోష్ రెడ్డి, నెల్లూరు కోటేశ్వరరావు, చావా కిరణ్, సుగుణ, ఫణి కుమార్, లలిత, తజ్జోత్ భద్రం, ఈదుల వీరభద్రం, అంకతి పాపారావు,వీరవెల్లి రాజేష్, దీకొండ శ్యామ్ హాజరైయ్యారు.

# పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద మొదటి విడతగా 426 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, పనులు వివిధ దశల్లో పురోగతిలో వున్నాయన్నారు. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు మనబడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పేద, మధ్యతర గతి పిల్లలు విద్యను అభ్యసించడానికి వస్తారని, పాఠశాలలను అభివృద్ధి చేసినట్లయితే వారికి మంచి భవిష్యత్తు ఇచ్చిన వారం అవుతామని అన్నారు. పాఠశాలల్లో 12 రకాల పనులను పక్కగా చేపట్టేందుకు ఏఇ, డిఈ, ఎంఈఓ లు ఎక్కువ సమయం తీసుకుని పనులు పూర్తి చేసేం దుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. పంచాయత్ రాజ్, రోడ్లు భవనాల , నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ పనుల పురోగతిని వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మంచి విద్యను అందించేందుకు, అన్ని మౌలిక సౌకర్యాలతో కూడిన వసతులను కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పాఠశాల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, వంట గదులు, త్రాగునీరు తో పాటు ప్రహరీ గోడలను నిర్మించడం జరుగ ుతుందని ఆయన తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టే పనులకు ఎటువంటి నిధులకు కొరతలేదని, ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మన ఊరు మన బడిలో భాగంగా 30 లక్షలకు రూపాయలకు పైగా చేపట్టాల్సిన పెండింగ్ పనులకు టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలు చేపట్టే దగ్గర కార్యాచరణ చేయాలన్నారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ, పాఠశాల నిర్వహణ కమిటీలు సమన్వయం తో పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ని పాఠశాలల పనులు పూర్తి అయి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్నాయో జాబితా ఇవ్వాలన్నారు. పనులు పూర్తయినచోట ఈ నెల 10 లోగా ప్రారంభోత్సవం పండుగలా చేపట్టాలన్నారు. 3 నెలలు కష్టపడి పనిచేయాలని, ప్రతీవారం ప్రారంభోత్సవాలు జరగాలని, మే 31 లోగా అన్ని పాఠశాలలు పనులు పూర్తయి ప్రారంభోత్సవం జరగాలన్నారు. పనులు పూర్తికాగానే ఎంబి రికార్డు, ఎఫ్టివోల జనరేషన్ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం చేయాలన్నారు. దాతలను ప్రోత్సహించాలని, పాఠశాలల అభివృద్ధి లో పాలుపంచుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. దేశంలోనే మన పాఠశాలలు మంచి పాఠశాలలుగా గుర్తింపు పొందాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలను ఎంపిక చేసి, పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యాశాఖ ద్వారా చేపట్టిన పనులు 104 పాఠశాలల్లో పూర్తికాగా, 322 పాఠశాలల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. 12 పాఠశాలలు పనులు పూర్తిచేసుకుని పునః ప్రారంభోత్సవం చేసుకున్నామన్నారు. ఉపాధి హామీ క్రింద 66 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా, 306 పాఠశాలల్లో ప్రగతిలో ఉన్నాయన్నారు. మార్చి నెలాఖరు కల్లా 50 శాతం పాఠశాలల పనులు పూర్తిచేయాలని, మిగులు పాఠశాలల పనులు విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రతిపాదనలు ఇంకనూ పెండింగులో ఉంటే వెంటనే సమర్పించాలన్నారు. ఉపాధి హామీ నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పెయింటింగ్, డ్యూయల్ డెస్క్ ల సరఫరా జాప్యం కాకుండా చూడాలన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు, ఎన్ఆర్ఐ లను పాఠశాలల అభివృద్ధికి చేయుతకు కోరనున్నట్లు ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయి, విద్యార్థులు ఉత్సాహంగా, క్రొత్త వాతావరణంలో మంచిగా విద్యను అభ్యసిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, డిఆర్డీఓ విద్యాచందన, ఇఇలు నాగశేషు, కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, శ్యామ్ ప్రసాద్, ఎంఐఎస్ రామకృష్ణ, ఎంఇఓ లు, వివిధ ఇంజనీరింగ్ శాఖల డిఇలు, ఎఇలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదీయ కళాశాలపై కక్ష సాధింపు సరికాదు

### - ట్రాక్టర్ కొనుగోలుకు 6 లక్షలు చెల్లించాము
### - 50 లక్షలు కావాలంటూ బారుగూడెం సర్పంచ్ వేధింపులు
### - విలేకరుల సమావేశంలో మహమ్మదీయ కళాశాల ప్రిన్సిపాల్ ఆవేదన

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



ఖమ్మం రూరల్ మండలం, బారుగూడెంలో మహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీచే నిర్మించిన కళాశాలకు సంబంధించిన ఆస్తి పన్నును 6 లక్షల రూపాయలను బారుగూడెం గ్రామపంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు విషయమై చెల్లించడం జరిగిందని, అయినా కూడా 50 లక్షలు కావాలంటూ బారుగూడెం సర్పంచ్ పల్లెర్ల పాండయ్య వేధింపులకు గురిచేస్తున్నాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డి జీవన్ మణిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కళాశాల నిర్మాణ సమయంలో గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు కోసం 6 లక్షలు చెల్లించామని, మిగతా సొమ్ము మాఫీ చేస్తామని డిసెంబర్ 23, 2019న గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన పత్రాలు మా వద్ద ఉన్నాయని తెలిపారు. పన్ను చెల్లింపు విషయం ఆనాటితోటే ముగిసిందని, కానీ తమకు 50 లక్షలు కావాలంటూ నిత్యం వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ కళాశాల ప్రహరీ గోడను కూల్చివేస్తామని, కళాశాలకు వచ్చే విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, తమ సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. జి ప్లస్ ఫోర్ భవన నిర్మాణానికి ఆనాడే పన్నులు చెల్లించడం జరిగింది. కానీ ఒకే ఒక్క భవనానికి జి ప్లస్ టు, మిగతా భవనాలకు జి ప్లస్ వన్ పరిధిలో మాత్రమే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. జి ప్లస్ ఫోర్ నిర్మాణం చేపట్టనప్పటికీ అక్రమ వసూళ్లకు పాల్పడేందుకు 50 లక్షల రూపాయలు డిమాండ్ చేయడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వెలిబుచ్చారు. దీనిని మనసులో పెట్టుకొని తమ కళాశాల ప్రహరీ పక్కన ఉన్న హరితహారం మొక్కలు తొలగించారని, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో తమపై తప్పుడు కేసులతో బనాయిస్తున్నారన్నారు. ఇదే అంశంపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సర్పంచ్ మరికొందరు వ్యక్తులు తమపై చేసే వేధింపులను అరికట్టాలని, విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఎస్ సుధాకర్ పాల్గొన్నారు.